‘సమగ్ర శిక్ష’లో బదిలీల లొల్లి

- నో షెడ్యూల్ .. నో అప్లికేషన్స్
- దొడ్డిదారిన 52 మందికి స్థానచలనం
- రాత్రికి రాత్రే ఎస్పీడీ పేరుతో ఉత్తర్వులు

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ): సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టులో తాజా బదిలీలు కలకలం రేపుతున్నాయి. షెడ్యూల్ ప్రకటించకుండా, దరఖాస్తులను స్వీకరించకుండా దొడ్డిదారిన బదిలీలు చేపట్టారనే ఆరోపణలున్నాయి. 52 మందిని రాత్రికి రాత్రే బదిలీ చేస్తూ ఎస్పీడీ పేరిట ఉత్తర్వు జారీ అయిందని సిబ్బంది తెలిపారు. సమగ్ర శిక్ష స్టేట్ పరిధిలో ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్‌పర్సన్స్ (ఐఈఆర్ ఎస్), మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ కో ఆర్డినేటర్ల (ఎంఐఎస్) బదిలీ వెనుక పెద్దతతంగం నడిచినట్టు ఆరోపణలున్నాయి. ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్న పలువురు కుటుంబ అవసరాలరీత్యా బదిలీల కోసం తొమ్మిదేండ్లుగా విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్తగా వివాహమైన వారు, భర్త/భార్య ఇతర జిల్లా ల్లో పనిచేస్తున్న వారు అంతర్‌జిల్లా బదిలీలు కల్పించాలని ప్రాజెక్టు డైరెక్టర్‌ను కోరుతూ వస్తున్నారు. అనూహ్య ంగా 52 మందిని శనివారం రాత్రి బ దిలీ చేయడంపై అభ్యర్థులు నిలదీశా రు. గతంలో ఆన్‌లైన్ విధానంలో చేసినప్పుడు అంతర్ జిల్లా బదిలీలను ఒప్పుకోలేద ని గుర్తుచేశారు. బదిలీల వ్యవహారంపై విచారణ జరిపించాలని, అర్హులకు న్యాయం చేయాలని విజ్ఞప్తిచేశారు.

‘మిగిలిన పోస్టులకు కౌన్సెలింగ్ పెట్టాలి’

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ): కొందరు టీచర్లు ఎక్కువ సబ్జెక్టుల్లో అర్హత ఉండి ఒకే సబ్జెక్టుల్లో పదోన్నతి పొందగా, మిగిలిన 600కు పైగా పోస్టులకు ప్రత్యేక ప్రమోషన్ కౌన్సెలింగ్ నిర్వహించి ఎస్జీటీలకు న్యాయం చేయాలని పీఆర్టీయూ ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ భిక్షంగౌడ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్జీటీల వెబ్ ఆప్షన్లలో ఒక్కొక్కరు 1000, 2000 వరకు ఆప్షన్ ఇచ్చుకోవడం కష్టంగా ఉందని పేర్కొన్నారు. రోజుకు 500 చొప్పున మూడురోజులపాటు బదిలీ కౌన్సెలింగ్ చేపట్టాలని విజ్ఞప్తిచేశారు.

సీజీఎల్ ఉద్యోగాలపై నేడు టీ-సాట్ లైవ్

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ): స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ భర్తీ చేసే కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ ఉద్యోగాల అభ్యర్థులకు ఆదివారం మ ధ్యాహ్నం 12 నుంచి ఒంటిగంట వర కు ప్రత్యేక ప్రత్యక్ష ప్రసారం ఉంటుం దని టీ-సాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సీజీఎల్ అభ్యర్థులకు, అధ్యాపకులతో ఫోన్ ఇన్ నిర్వహిస్తామని శనివారం పేర్కొన్నారు. సందేహాల నివృత్తికి 040 23556037, 040 23540726 టోల్ ఫ్రీ, 1800 425 4039 ఫోన్ నంబర్లకు కాల్ చేయాలని సూచించారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి:27 Yrs, 5'8", B.Tech (IIT), M.Tech SWE, Bangalore 19L P/A తగిన వధువు కావలెను 9248064777
★రెడ్డి: 30 Yrs, 5'6", B.Tech, MS, SWE, USA 133K P/A తగిన వధువు కావలెను. 7207930999
★కాపు:27 Yrs, 6 ft,B.Tech., Business Analyst Hyderabad, 16L P/A తగిన వధువు కావలెను. 9246960888
★మున్నూరు కాపు: 32 Yrs, 5'7", B.Tech (IT) Manager 90.000 P/M తగిన వధువు కావలెను. 9030315599
★ముదిరాజ్: 29 Yrs, 5'8" B.Tech, SWE, Hyderabad, 10L P/A తగిన వధువు కావలెను. 9701960229
★గౌడ్స్: 26 Yrs, 5'10", B.Tech, SWE, Hyderabad, 14L P/A తగిన వధువు కావలెను. 9010051444
★పద్మశాలి: 26 Yrs, 5'11", B.Tech, SWE, Hyderabad 13 L P/A తగిన వధువు కావలెను. 9246960888
★SC మాల : 29 Yrs, 5'9", B.Tech.,(IIT) SWE, Bangalore 50L P/A తగిన వధువు కావలెను. 9030315599
★SC మాదిగ: 32 Yrs, 5'5"ft, MS, SWE, USA, 6L PM, తగిన వధువు కావలెను. 9248064777
★Kshatriya (రెండవ పెళ్లి): 31 Yrs, 5'9", B.Tech, SWE, Bangalore 10L P/A తగిన వధువు కావలెను. 9010051444

వరుడు కావలెను
★రెడ్డి:27 Yrs, 5'5", B.Tech MBA Manager 5L P/A తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి:29 Yrs, 5'4", B.Tech, SWE, USA, 200K P/A, తగిన వరుడు కావలెను. 7207930999
★కాపు: 31 Yrs, 5'5", B.Tech, (IIT) SWE 30L P/A, తగిన వరుడు కావలెను. 9246960888
★మున్నూరు కాపు: 26 Yrs, 5'3", B.Tech, SWE Bangalore 12L P/A తగిన వరుడు కావలెను. 9030315599
★ముదిరాజ్: 28 Yrs, 5'4", B.Tech, SWE, Bangalore 20.5 L P/A తగిన వరుడు కావలెను. 9701960229
★గౌడ్స్: 29 Yrs, 5'6", B.Tech, MBA, SWE, 15L P/A Well settle Family తగిన వరుడు కావలెను. 9010051444
★పద్మశాలి: 25 Yrs, 5'2", B.Tech, SWE, Hyderabad, 8L P/A, తగిన వరుడు కావలెను. 9246960888
★SC మాల: 32 Yrs, 5'1", B.Tech, MS USA, 110K P/A తగిన వరుడు కావలెను. 9030315599
★SC మాదిగ : 27 Yrs, 5'4", M.Tech, SWE, Hyderabad 10L P/A తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి:(రెండవ పెళ్లి): 35Yrs, 5'4", B.Tech, SWE, Hyderabad, 14L P/A తగిన వరుడు కావలెను. 9701960229

వధువు కావలెను
ఆర్యవైశ్య అమ్మాయి కావలెను: 1,2 ఆర్యవైశ్య అబ్బాయి 35 M.Sc., (ప్రైవేటు లెక్చరర్) 30 వేలు, ఆస్తి 80 లక్షలు, M9HB మునుగోడు రోడ్డు, వీరయ్య, 9121325068.

వరుడు కావలెను
★ ఆర్యవైశ్య:21y&23y&25y&26y&28y&30y&32y &34y&35y&36y&38y&39y&40y&42y&43y&45y&46y& 48y&50y&52y&53y&55y&57y&59y/జి. సుప్రజా గుప్తా "మా సేవ" (Since 1998) PH/WA: 9291503949.

వేదికలు
★ఫ్రీ రిజిస్ట్రేషన్: అన్నికులాల Govt. / SWE / డాక్టర్స్ / NRI / బిజినెస్ / Pvt. / 2nd పెళ్లి సంబంధాలకై నిజాయితీగా సర్వీస్. ఈ ప్రకటన 100% నిజం. Ph: 9866775306. NT-328268

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

సికింద్రాబాద్‌లో మాదిగ వివాహ పరిచయ వేదిక
ఫీజు: రూ. 1000/-
ఈ రోజు ఆదివారం ఉ.10.00 గంటల నుండి సా. 6.00 pm, ఫీ: 1 వెయ్యి ముందుగా మీ ఫోటో బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. సంప్ర:
నిర్వహణ: స్వప్న వివాహ వేదిక
ఫోన్: 9347046175

సర్కారు తప్పిదం..

దివ్యాంగులకు శాపం!

- గురుకుల పీజీటీల్లో భారీగా ఖాళీలు
- నాడు మెడికల్ టెస్టులు లేకుండానే ఎంపిక
- నేడు అనర్హులంటూ పోస్టింగ్ నిరాకరణ
- హెచ్‌హెచ్ విభాగంలోనే 35 మందికిపైగా రిజెక్ట్
- వీహెచ్, ఓహెచ్ ఇతర విభాగాల్లో మరెన్నో?
- తదుపరి మెరిట్ అభ్యర్థికైనా ఇవ్వని వైనం
- కాంగ్రెస్ సర్కారుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ): రాజకీయ ఆకాంక్షల కోసం రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగ అభ్యర్థుల ఆశయాలను ఛిద్రం చేసింది. వచ్చిన ఉద్యోగ అవకాశాలను కాలరాసింది. ప్రచారార్భాటం కోసం తానిచ్చిన అపాయింట్‌మెంట్ ఆర్డర్లనే ఇప్పుడు రద్దు చేసింది. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు దివ్యాంగ కోటాలోని పీజీటీ ఎంపికైన పదుల సంఖ్యలో అభ్యర్థులను వంచించింది. సర్కారు కొలువొచ్చిందని ఉన్న ఉద్యోగాన్ని, అవకాశాలను వదులుకుని ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో వారంతా రోడ్డునపడ్డారు. వారిని ఎంపిక చేసిన పోస్టులన్నీ నేడు ఖాళీగా మారాయి. ఇదీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారు నిర్వాకం. గురుకుల పోస్టులను ట్రిబ్ ఏ రీతిన భర్తీ చేస్తున్నదో చెప్పేందుకు నిలువెత్తు నిదర్శనం. ఇప్పుడు దీనికి బాధ్యులెవరు? అని దివ్యాంగ అభ్యర్థులు నిలదీస్తున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) మొత్తంగా 1,276 పీజీటీ పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీచేసింది. వీటిలో 115 పోస్టులు దివ్యాంగుల కోటాకు కేటాయించారు. వాటిలో విజువల్ హ్యాండీక్యాప్డ్ 105, హియరింగ్ హ్యాండీకాప్డ్ 10 ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ట్రిబ్ పీజీటీ పోస్టుల భర్తీలో మెడికల్ టెస్టులను నిర్వహించకుండానే తుది జాబితాను ప్రకటించింది. ఫిబ్రవరిలో ఎల్పీ స్టేడియం వేదికగా వారికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఇచ్చింది. ఆ తర్వాత మెడికల్ బోర్డులకు అభ్యర్థులను పంపి వైకల్య పరీక్షలను నిర్వహించింది. అందులో భాగంగా హియరింగ్ హ్యాండీకాప్డ్ పోస్టులకు సంబంధించి 40 మందికిపైగా అభ్యర్థులకు కోతి ఈఎన్టీ దవాఖానకు పంపగా, అందులో 36 మందికి పైగా అభ్యర్థులు అనర్హులుగా సదరు మెడికల్ బోర్డు తేల్చింది. ఆ మేరకు 36 మంది అభ్యర్థుల పోస్టింగ్ ఆర్డర్లను ఇప్పుడు సాంకేతికంగా రద్దుచేశాయి. ఇతర మెడికల్ బోర్డుల నుంచి కూడా తిరస్కరణకు గురైన అభ్యర్థులు ఎందరో ఉన్నారు. దీంతో దివ్యాంగుల కోటా పోస్టుల్లో సగానికి పైగా పోస్టులు బ్యాక్‌లాగ్‌లో పడినట్టు అభ్యర్థులే తేల్చి చెప్తున్నారు.

ఈమె పేరు రేణుక. దివ్యాంగుల కోటాలో మల్టీ జోన్-1లో బయోలాజికల్ సైన్స్ సబ్జెక్టులో పీజీటీ (పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్) పోస్టుకు ఎంపికయ్యారు. టీజీటీ పోస్టుకూ ఎంపిక య్యారు. టీజీటీని వదిలేసి పీజీటీ పోస్టును ఎంచుకోగా, గత ఫిబ్రవరిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను అందుకున్నారు. తీరా ఇప్పుడు నిర్దేశిత వైకల్య శాతం లేదని పీజీటీ పోస్టు అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను అధికారులు రద్దుచేశారు. దీంతో రెంటికి చెడ్డ రేవడిలా మారింది. ఇది ఒక్క రేణుక పరిస్థితే కాదు.. పీజీటీ పోస్టులకు పదుల సంఖ్యల అభ్యర్థులకు ఎదురైన దుస్థితి.

అర్హులకూ తీరని నష్టం

ట్రిబ్ తీరువల్ల మరో వైపు 1:2 జాబితాలో ఉన్న అభ్యర్థులకు సైతం తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది. రీలింక్విష్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తే మెరిట్ జాబితాలో ఉన్న తదుపరి అభ్యర్థితో మిగిలిన పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉండేది. ట్రిబ్ దీనిని అమలు చేయకపోవడంతో ప్రస్తుతం ఖాళీ అయిన పోస్టులన్నీ బ్యాక్‌లాగ్‌లో పడిపోతున్నాయి.

ఉన్న ఉద్యోగాన్ని వదులుకున్నారు..

పీజీటీ పోస్టులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు పొంది.. తిరస్కరణకు గురైన దివ్యాంగ అభ్యర్థులెందరో ఇప్పుడు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. గురుకుల పోస్టులకు దరఖాస్తు చేసుకునే క్రమంలో అప్పటికే ప్రభుత్వ సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు సంబంధిత శాఖ నుంచి ఎన్‌వోసీ (నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్)ను నమోదు చేయాలని ట్రిబ్ షరతు విధించింది. ఆ మేరకు అప్పటికే వివిధ విభాగాల్లో ఉద్యోగాలు చేస్తున్న దివ్యాంగులు సైతం ఎన్‌వోసీలను సమర్పించారు. పీజీటీ పోస్టులకు సంబంధించి అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఇవ్వడంతో పలువురు దివ్యాంగ అభ్యర్థులు చేస్తున్న ఉద్యోగాలను సైతం వదిలిపెట్టారు. తీరా ఇప్పుడు ఆర్డర్లను రద్దు చేయడంతో వారి పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైంది. ఇటు ఉద్యోగం రాక, ఉన్న ఉద్యోగం కోల్పోయి యాతన పడుతున్నారు. పైస్థాయి పోస్టుకు ఎంపికైన ఎందరో కింది స్థాయి పోస్టుల ఎంపికకు మెరిట్ ఉండీ హాజరుకాక తీవ్రంగా నష్టపోయారు. ట్రిబ్ నిర్వాకం వల్ల తమ జీవితాలు త్రిశంకుస్వర్గంలో తేలియాడుతున్నాయని అభ్యర్థులు నిప్పులు చెరుగుతున్నారు.

ఎవరికీ చెప్పుకోలేక అభ్యర్థుల మానసిక క్షోభ

ఉద్యోగం వచ్చిందని మురిసిపోయారు.. బంధువులు, స్నేహితులతో గర్వంగా చెప్పుకున్నారు.. కానీ ఇప్పుడు ఆర్డర్లను రద్దు చేయడంతో వారి సంతోషం మూణ్నాళ్ల ముచ్చటగానే మారింది. తలెత్తుకు తిరగలేకపోతున్నామని బాధిత దివ్యాంగ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదటే వైద్య పరీక్షలు నిర్వహించి, ఆ తర్వాతే అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చి ఉంటే తమకు ఇంత మానసిక క్షోభ మిగిలి ఉండేది కాదని సదరు అభ్యర్థులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

జూలై 31దాకా ఇంటర్ అడ్మిషన్లు

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ): ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాల గడువును జూలై 31 వరకు ఇంటర్మీడియట్ విద్యామండలి పొడగించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, టీజీ రెసిడెన్షియల్, టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, టీజీ గిరిజన, టీజీ సంక్షేమ, టీజీబీసీ, టీజీ మైనార్టీ, టీజీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులకు శనివారం ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ గుర్తింపు, అనుమతి పొందిన కళాశాలల్లోనే చేరాలని విద్యార్థులకు సూచించింది. కళాశాలల వివరాలకు acadtsbie.cgg.gov.in, tgbie.cgg.gov.inను చూడాలని కోరింది.

‘న్యాయనిపుణుల’కు దరఖాస్తులు

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ): టీజీపీఎస్సీలో లీగల్ ఎక్స్‌పర్ట్స్ -3, సీనియర్ కౌన్సెల్ -1 పోస్టుల భర్తీ కోసం శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎల్ఎల్‌బీ/ ఎల్ఎల్‌ఎం పూర్తి చేసి, సర్వీస్ అంశాల్లో మూడేండ్ల అనుభవం ఉన్నవారికి నెలకు రూ.60వేల జీతంతో కాంట్రాక్టు లేదా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు చేపడుతారు. దరఖాస్తులు చేసుకోవడానికి జూలై 15 చివరి రోజు. వివరాలకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని టీజీపీఎస్సీ అధికారులు తెలిపారు.

అధ్యయనాలకు జీబ్రా ఫిష్

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 29 (నమస్తే తెలంగాణ): అధ్యయనాలకు జీబ్రా ఫిష్ (చారల చేపలు) ఎంతో అనుకూలంగా ఉంటాయని సీసీఎంబీ పరిశోధకులు చెప్తున్నారు. వేలి పొడవు ఆకారంతో, చర్మంపై పొడవైన చారలతో చూడటానికి వింతగా ఉండే ఈ చేపల జన్యు క్రమం సీక్వెన్సింగ్ చేయబడి ఉండటంతోనే ఎలాంటి పరిశోధనలకైనా మెరుగైన ఫలితాలను పొందే వీలు ఉంటుందని వివరిస్తున్నారు. గంగా, బ్రహ్మపుత్ర పరివాహకాల్లో ఉండే నీటి వనరుల్లో ఎక్కువగా సంచరించే ఈ బీబ్రా ఫిష్ సంతతి క్రమంగా విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం 31 దేశాలకు చెందిన 10 వేలకు మందికిపైగా పరిశోధకుల అధ్యయనాలకు జీబ్రా ఫిష్ ప్రధాన ఆధారమని వెల్లడించారు. డయాబెటిస్, అరుదైన జన్యు సంబంధిత వ్యాధులు, న్యూరో డిజార్డర్, అల్జీమర్, పార్కిన్సన్ వంటి పరిశోధనల్లోనూ వీటిని ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు.

జేఈఈ ర్యాంకర్.. గంజాయికి బానిస!

- త్రిసూర్ నిట్‌లో బీటెక్ చేస్తూ డిస్‌కంటిన్యూ
- గంజాయికొంటూ పోలీసులకు చిక్కిన వైనం
- విద్యార్థి సహా మరో ముగ్గురు అరెస్టు

మాట్లాడుతున్న నిందితుడు నవీన్‌నాయక్

శేరిలింగంపల్లి, జూన్ 29: సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన నవీన్‌నాయక్ చిన్ననాటి నుంచి చదువులో ముందుండేవాడు. జేఈఈలో ఆలిండియా 800 ర్యాంకు సాధించి త్రిసూర్‌లోని నిట్ కళాశాలలో బీటెక్‌లో చేరాడు. అక్కడి స్నేహితుల చెడుసావాసంతో గంజాయి, డ్రగ్స్‌కు బానిసగా మారి చదువును మధ్యలోనే వదిలేసి తన జీవితాన్నే చిత్తు చేసుకున్నాడు. తాజాగా గంజాయి కొనుగోలు చేస్తూ పోలీసులకు పట్టుబడి తన జీవితాన్ని తానే నాశనం చేసుకున్నానంటూ పశ్చాత్తాపం పడుతున్నాడు. ఈ కేసులోనే కాకుండా మత్తు పదార్థాలను సేవిస్తూ పలు కేసుల్లో నిందితుడిగా పట్టుబడ్డాడు. మాదాపూర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఓ సరఫరాదారు డితోపాటు కొనుగోలు చేస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఉన్న నవీన్‌నాయక్ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసు వివరాలను శనివారం మదాపూర్ డీసీపీ కార్యాలయంలో టీజీన్యాబ్ ఎస్పీ సాయిచైతన్య, డీసీపీ జీ వినీత్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని దూద్ బౌలికి చెందిన మోతికార్ సచ్చితానంద్ (28) దూల్‌పేట్ ప్రాంతానికి చెందిన రాజాతో కలిసి గత కొంతకాలంగా గంజాయి విక్రయిస్తున్నాడు. శనివారం మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైటెక్స్ ప్రాంతంలో సచిన్ గంజాయి విక్రయిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం మేరకు టీజీన్యాబ్, మాదాపూర్ పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. సచిన్‌తోపాటు కొనుగోలుదారులైన సికింద్రాబాద్‌కు చెందిన నిట్ పూర్వవిద్యార్థి కురుమోతు రాథోడ్ నవీన్‌నాయక్ (27), కూకట్‌పల్లికి చెందిన ఇంటీరియర్ డిజైనర్ ప్రణీత్‌రెడ్డి (25), బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన రాహుల్‌రాజ్ (27)ను అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు రాజా పరారీలో ఉన్నాడు. సచ్చితానంద్ సచిన్‌ను పోలీసులు విచారించగా డ్రగ్ పెడ్లర్లు బెంగళూర్‌కు చెందిన రిత్విక్, ఇంతియాజ్, జీవన్, మహేశ్, గచ్చిబౌలికి చెందిన హరీశ్‌రెడ్డి, వైజాగ్‌కు చెందిన మ్యాక్సీ, గౌలిదొడ్డి ప్రాంతానికి చెందిన సచిన్ వద్ద కొనుగోలు చేస్తున్నట్టు వెల్లడించాడు. గంజాయి విక్రయానికి పాల్పడుతున్న మిగతా నిందితుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

అమ్మాయి దక్కదని స్నేహితుడి హత్య

- వీడిన అల్లాపూర్ బాలుడి హత్యకేసు
- గంజాయి మత్తులో విద్యార్థిని హతమార్చిన మైనర్లు

అల్లాపూర్, జూన్ 29: తాను పెళ్లి చేసుకోవాలనుకుంటున్న ఓ యువతితో చనువుగా ఉంటున్నాడన్న అసూయతో తోటి స్నేహితుడిని ఇతరులతో కలిసి ఓ మైనర్ దారుణంగా హత్య చేశాడు. వారం తర్వాత మిస్టరీ వీడిన ఈ హత్య కేసు విచారణలో దారుణ విషయాలు వెలుగు చూశాయి. కూకట్‌పల్లి పరిధి అల్లాపూర్‌కు చెందిన అహ్మద్, అన్వరీ బేగం కుమారుడు డానిష్ (17) యూసుఫ్‌గూడలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అదే కళాశాలలో ఓ రౌడీషీటర్ కుమారుడు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తాను పెళ్లి చేసుకోవాలనుకుంటున్న అమ్మాయితో చనువుగా ఉంటున్నాడన్న అసూయతో డానిష్‌ను మట్టుబెట్టాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల 22న డానిష్‌ను రౌడీషీటర్ కుమారుడు బోరబండ రైల్వేస్టేషన్ ప్రాంతానికి పిలిపించాడు. అప్పటికే అక్కడ స్నేహితులతో కలిసి గంజాయి తాగారు. డానిష్ రాగానే.. పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న బీరు సీసాలతో డానిష్‌ను విచక్షణారహితంగా పొడిచారు. అప్పటికీ చనిపోకపోవడంతో గొంతు పిసికి హత్యచేశారు. చనిపోయినట్టు నిర్ధారించుకున్న తర్వాత మృతదేహాన్ని దగ్గరలో ఉన్న రైలు పట్టాలపై పడేసి, ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించారు. ఘటనాస్థలంలో లభించిన సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా పోలీసులు హత్యకు పాల్పడిన ఐదుగురు మైనర్ల తోపాటు సహకరించిన జహీర్, అమెర్, షోయజ్, రేహాన్, మరో వ్యక్తిని అరెస్టు చేశారు. మైనర్లను జువైనల్ హోమ్‌కు తరలించగా మరో ఐదుగురిని రిమాండ్‌కు తరలించినట్టు తెలిసింది.

నాంపల్లి మెట్రో స్టేషన్ పక్కన గంజాయి మత్తులో జోగుతూ.. పేకాట ఆడుతున్న జూదరులు

ఎన్‌హెచ్ నిర్మాణంలో అక్రమాలపై ఏసీబీ విచారణ

- నలుగురిని అదుపులోకి తీసుకున్న అధికారులు

కుమ్రం భీం ఆసిఫాబాద్, 29 (నమస్తే తెలంగాణ) : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణంలో జరిగిన అక్రమాలపై శనివారం ఏసీబీ అధికారులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వరంగల్‌లో ఆర్డీవో దత్తును, ఆదిలాబాద్ జిల్లా తోషంలో డిప్యూటీ తహసీల్దార్ నాగోరావును, హైదరాబాద్‌లో రియల్‌ఎస్టేట్ వ్యాపారి లక్ష్మీనారాయణగౌడ్‌ను, ఆసిఫాబాద్‌లో వ్యాపారి శంభూదాస్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. రెబ్బెన మండలం రేపల్లెవాడ గ్రామం నుంచి వాంకిడి మండలం గోయగాం వరకు 54 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం కోసం జరిగిన భూసేకరణలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని వచ్చిన ఫిర్యాదుల మేరకు ఏసీబీ అధికారులు దాదాపు రెండు నెలలుగా విచారణ చేపడుతున్నారు. ఆరేళ్ల క్రితం నాలుగు వరుసల రహదారి నిర్మాణం కోసం దాదాపు 320 హెక్టార్ల భూమిని సేకరించారు. భూ పరిహారం చెల్లింపుల్లో జరిగిన అవినీతిపై కొంత మంది బాధితులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేయగా, ఏప్రిల్ 24న ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి ఆసిఫాబాద్ ఆర్డీవో కార్యాలయం నుంచి రికార్డులు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు. నష్టపరిహారం పొందిన వారి బ్యాంకు ఖాతాలను పరిశీలించారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోట్లాది రూపాయలు కాజేసినట్లు వెలుగులోకి వచ్చింది. రెవెన్యూ అధికారులకు సైతం రూ. కోట్ల ముడుపులు ముట్టజెప్పినట్లు ఏసీబీ గుర్తించింది. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి వివరాలు, చెల్లించిన నష్టపరిహారం సమాచారాన్ని రెవెన్యూ కార్యాలయం నుంచి తీసుకున్న ఏసీబీ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. నష్టపరిహారం చెల్లింపుల్లో అవినీతికి పాల్పడిన ఏడుగురిని గుర్తించిన అధికారులు ఇంకా విచారణ కొనసాగిస్తున్నారు. గతంలో ఆసిఫాబాద్ ఆర్డీవోగా పనిచేసిన సిడాం దత్తు, డిప్యూటీ తహసీల్దార్ మెప్రం నాగోరావు, సర్వేయర్ భరత్, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు శంభూదాస్, లక్ష్మీనారాయణ గౌడ్, తిరుపతి, తారాబాయి పేరున ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

గంజాయి మత్తు.. నడిరోడ్డుపైనే పేకాట

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ) : నాంపల్లి ప్రాంతం హైదరాబాద్ నగరంలోని నడిగడ్డ.. పోలీసు అడ్డా.. డీజీపీ ఆఫీసు, అసెంబ్లీ, తెలుగు యూనివర్సిటీ.. గాంధీ భవన్, బీజేపీ ఆఫీసు, పక్కనే ఆబ్కారీ భవన్.. నిత్యం పోలీసులు సంచరించే ప్రాంతం.. అయినా ఆ చుట్టుపక్కలే నడిరోడ్డుపై గంజాయి సేవిస్తూ.. పేకాట ఆడుతుండటం విస్మయానికి గురి చేస్తున్నది. లడ్డీక పూల్ నుంచి నాంపల్లి ఆబ్కారీ భవన్ వరకు రోడ్డుపై సంచరిస్తున్న కొందరు పోలీసులంటే భయం లేకుండా మెట్రో పిల్లర్ ఏ1267 దగ్గర పేకాట ఆడుతున్నారు. ఆ దారినపోతున్న పోలీసులు సైతం అటుగా ఓ కన్నేయక పోవడం ఆశ్చర్యకరం. పేకాటలో నలుగురు నిమగ్నమైతే.. గంజాయి సేవించి మత్తులో మరో ఇద్దరు దొర్లుతున్నారు. ఈ దృశ్యాన్ని 'నమస్తే తెలంగాణ' కెమెరాలో బంధించింది.

జూన్‌లో సగటున రోజుకో హత్య!

- వెలుగులోకొచ్చినవి 35కి పైగానే..
- ప్రేమ, వివాహేతర దారుణాలే అధికం
- ప్రాణాలు తీసిన భూ తగాదాలు
- తీవ్రంగా పెరిగిన ప్రతీకార హత్యలు
- ఖాకీలంటే కనిపించని భయం
- పోలీసింగ్ గాడితప్పిన ఫలితం

హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఒక్క జూన్‌లోనే సుమారు 36 వరకు మర్డర్లు జరగడం కలకలం రేపింది. తెలంగాణలో పోలీసింగ్ గాడితప్పిందనేందుకు ఈ దారుణాలే నిదర్శనంగా నిలిచాయి. అత్యంత క్రూరమైన, దారుణ హత్యలే వెలుగులోకి రాగా మరుగునపడ్డవి ఇంకా ఎన్నున్నాయో పోలీసులు ఇచ్చే నేర నివేదికలో తేలనున్నది. ఈ నెలలో జరిగిన హత్యల్లో వివాహేతర సంబంధిత దారుణాలే ఎక్కువగా ఉన్నాయి. భర్తల అడ్డు తొలగించుకునేందుకు భార్యలు, భార్యల అడ్డు తొలగించుకునేందుకు భర్తలు మానవ త్వాన్ని మరిచిపోయి మూడుముళ్ల బంధాన్ని అపహాస్యం చేస్తూ అఘాయిత్యాలకు తెగబడ్డారు. తమ అనైతిక బంధానికి అడ్డుగా ఉన్నారనో, పిల్లలు చూస్తే ఎక్కడ తన భర్త, లేదా భార్యకు దొరికిపోతామనే భయంతో కడుపున పుట్టిన బిడ్డలను సైతం దారుణంగా చంపుతున్నారు. కాగా జూన్‌లో భూ తగాదాల కారణంగా జరిగిన హత్యలు కలకలం రేపాయి. నారాయణప